# అమెరికా-రష్యాల ఆర్థిక వ్యూహాలు - బాగోగులు

## 3

(గత సంచిక తరువాయి)

ఎనిమిదవ అధ్యాయంలో శాస్త్ర సాంకేతిక సత్వరాభివృద్ధి ఉత్పత్తి సాధనాలనూ కొద్దిమంది స్వార్థపరుల చేతులలో కేంద్రీకరింపచేసినదని రచయిత చెప్పినారు. ఈ కేంద్రీకరణకు శాస్త్రము. సాంకేతిక శాస్త్రము వాటివల్ల వచ్చిన సాధనాలు కారణాలు కాదు. ప్రభుత్వాలు అపరిమితంగా జరుగుతున్న పెట్టుబడి కేంద్రీకరణాలను అరికట్టకపోవడము కారణమని చెప్పాలి. మానవ దృక్పథంలో మార్పు తీసుకురావాలి. సంపదకు శ్రామికుడు మూలము. పెట్టుబడి ధనం కూడా శ్రామికుడివల్లనే సమకూరినది. అందువల్ల పెట్టుబడి సమ్మేళనము అనేకమంది శ్రమ జీవుల చేతుల్లో ఉండడము సబబైన పని. దీనినే ఆధునిక పరిశ్రామిక సోషలిస్టీకరణ విధానమని చెప్పవచ్చును. గాంధిజీ ఈ విధానాన్నే కోరారు. కనుక శాస్త్రాన్ని విమర్శించడం కంటే యాజమాన్య పారిశ్రామిక పరిమాణ పద్ధతులను మార్చుకోవడము మంచిదని చెప్పుట తప్పదు.

తొమ్మిదవ అధ్యాయంలో సోవియట్ రష్యా ప్రణాళికా విధానాన్ని రచయిత కొనియాడారు, మంచిదే. ప్రణాళికా విధానికి నాంది పలికి మేలు కలుగజేసినది రష్యాయే. ప్రణాళికా రహిత ఆర్థిక వ్యవస్థలో కొన్ని ముప్పులు తెచ్చిపెట్టినది పెట్టుబడిదారీ రష్యా (ప్రణాళికావిధానము పాటించబడిన నియంత్రణను పాటించి కొన్ని ఇబ్బందులను నివారించిన మాట వాస్తవమే. కనుక ప్రణాళికా రాహిత్యము, నియంత్రిత ప్రణాళికా పద్ధతి వనికి రావని, ప్రజాహితంగా నడవడానికి ప్రతి దేశానికి ప్రణాళికా విధానము ఎంతో కొంత కావాలని, అయితే అది ప్రజాస్వామిక ప్రణాళికా విధానంగా ఉండాలని చరిత్ర చెబుతుంది.

పదవ అధ్యాయంలో సోవియట్ ఆర్థిక వ్యవస్థ ప్రజల ఆనందాలను తీర్చినదని లెక్కకు కాభివృద్ధి బాగా జరిగిందని, పెట్టుబడి బాగా జరుగుతున్నదని రచయిత చెప్పారు. ఈ విషయాలు పెట్టుబడిదారీ వ్యవస్థలో గొప్పగా జరిగినట్లు కమ్యూనిస్టు మానిఫెస్టోలో మార్క్స్ చెప్పారు. రష్యాలో తగినంత అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే. అయితే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో వలెనే కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థ నడపడిలో కూడా కొన్ని లోపాలు కనిపించినవి. అందువల్ల పెట్టుబడిదారీ కమ్యూనిస్టు వ్యవస్థలలోని లోపాలను త్రోసిరాజని, రెండింటా ఉన్నదానికంటే మంచిదని చెప్పే మాటను పెడనెవిని పెట్టటం సబబు కాదేమో.

పదకొండవ అధ్యాయంలో ఏ సృష్టించిన ప్రతిపాదన చేయలేదు కాని, ఈ రచయిత్రి ఇంకా వుంది

# గిరిజన సొసైటీలకు రుణాల కొరత

భద్రాచలం, జూన్ 23 : భద్రాచలం మూడుగురు తాలూకాలలో ప్రజలకు నిత్యావసర వస్తువులు సరఫరా చేసే గిరిజన కార్పొరేషన్ వారి డి. ఆర్. డిపోలు 30 వరకు ఉన్నాయి అని ఈ తాలూకా సొసైటీలకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అప్పులు మంజూరు చేయటం ఆ సొమ్ముతో నిత్యావసర వస్తువులు జిల్లా తాలూకా ఆపెక్స్ కమిటీల మండి తీసుకుని ప్రజలకు సరఫరా చేయటం జరుగుతున్నదని, ఇదంతా ఉత్తుత్తి వ్యవహారమని, భద్రాచలం ఏ.ఎస్.ఓ శ్రీ ముల్లా ఎర్రారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

గిరిజనులు సేకరించే విప్పపూలు, చింత పండు, తేనె, సీసపుళ్ళు మొదలైన వాటిని కొని బ్లాక్ మార్కెట్లలో వారి నుంచి వారిని తప్పించి గిరిజనులకు సరసమయిన ధరలకు అందేలా చేయటం గిరిజన కార్పొరేషన్ ప్రధాన లక్ష్యం అని చేర్కొన్నారు. ఈ తాలూకా సొసైటీలకు ప్రభుత్వం అప్పులు ఇవ్వనందువల్ల, ప్రజలకు సరుకులు అందించుటలోను, ప్రజల మండి మైనర్, �టవీ ఫలసాయం కొనటంలోను సొసైటీలు పూర్తిగా విఫలమయినాయని ఆయన తన ప్రకటనలో వివరించారు.

అందుకు ఉదాహరణగా 1981లో ఈ సంవత్సరపు ఆటవీఫలసాయం ఆర్థిక భారం కార్పొరేషన్ సకాలంలో క్రమంగా కొనుగోలు చేయనందున గిరిజనులు వాటిని సైతేక్ వ్యాపారులకు ఆమ్ముకోవలసి వచ్చిందని, ఆదాయవ్వ వ్యాపారస్తులు చౌకగా వస్తువులు కొని గిరిజనులకు విపరీత మ్మం కలిగించారని ఆయన తెలిపారు. సైతేక్ విషయాలను కార్పొరేషన్ మేనేజిమెంట్‌కు, ప్రభుత్వానికి తెలియచేయటం జరిగిందని, అయినా ఈ సంవత్సరం కూడా ఆటవీ సంపద సేకరణ ఏర్పాటులు చక్కబెట్టలేదని, పరిస్థితి వెంటనే మాగూరు తాలూకా సొసైటీకి రు. 5 లక్షలు భద్రాచలం తాలూకా సొసైటీకి రు. 10 లక్షలు అప్పుగా ఇవ్వవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. (కం)

# టీచర్లు సమాఖ్య రాష్ట్ర కౌన్సిలు సమావేశం

గుంటూరు, జూన్ 23: కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ తాలూకా గోసిందుపల్లిలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ విస్తృత సమావేశం గతనెల22,23 తేదీల్లో కడప ఏ. యస్. ఐ. హైస్కూల్‌లో జరిగింది. 22 ఉదయం జాతీయ పతాకాన్ని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఏ. బలరామిరెడ్డి, ఏ. పి. టి. యస్. ఏ. ఎం. ఎస్. ఇ. ఏ. పతాకాలను ఫెడరేషన్ నాయకులు శ్రీ సింగరాజు, శ్రీ దబ్బిన్, ఎస్. దాసు ఆవిష్కరించి సందేశమిచ్చారు.

రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ దాసు అధ్యక్షత వహించారు. రాష్ట్రం నలుమూలల మండి రెండు వందల మంది ప్రతినిధులు హాజరైనారు. తూర్పు యిరోజక వర్గంలో శ్రీ ఇ. లక్ష్మణ రావు పశ్చిమ నియోజకవర్గంలో శ్రీ రాంచంద్రారెడ్డి వెంకట్రామిడు మొదటి రెక్కింపులోనే గెలుపొందటం భాయమని కౌన్సిల్ నిశ్చితంగా లం చేయవడింది.

,,సెప్టెంబర్ లో ప్రభుత్వానికి జరిగిన ఒప్పందంలోని ంశాలు ఖానాటికీ ప్రభుత్వం జి. ఓ.లు ప్రకటిం డంలు కౌన్సిల్ తీవ్ర అసంతృప్తిని, విరసనాన్ ప్రకటించింది.

ఈ సందర్భంగా 23 న జరిగిన రాష్ట్ర స్థాయి విద్యా సదస్సుకు 500 మంది ఉపాధ్యాయులు హాజరైనారు. ఏ. పి. టి. యస్. ఆధ్యక్షులు శ్రీ దాసు అధ్యక్షత వహించారు. "నవ్యాభివృద్ధికి విద్య" అన్న అంశంపై గోష్ఠి నిర్వహించబడింది. కడప జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ యం. వోబులరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఏ. జి. సెంటర్ డీరు, ప్రముఖ రచయిత శ్రీ కొలకలూరి ఇనాక్ పదవ్యాసం ప్రారంభించారు.

కర్నూలు మధితి అధ్యక్షులు శ్రీ కె. నారాయణయ్య, ఉపసభాపతి సభ్యులు శ్రీయుతులు కందుల శివానందరెడ్డి, మూరపు బాలకృష్ణమ్మ, ప్రదేశ్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఫెడరేషన్ అధ్యర్యులు వై. లక్ష్మణరావు, రాఘవరెడ్డి వెంకట్రామిడు ప్రసంగించారు.

ఫెడరేషన్ కడప జిల్లా శాఖవారు ప్రతినిధులకు ఉచిత భోజన వసతులు కల్పించారు. జిల్లా శాఖ లధ్యక్షులు శ్రీ యస్. కేశవభద్రయ్య వందన సమర్పణ చేశారు.

# వాసవీ యువజన సంఘ రజతోత్సవాలు

ఆళ్లగడ్డ, జూన్ 23: వాసవియువజన సంఘ రజతోత్సవాలు శ్రీ ఆర్యవైశ్య భవనంలో జరిగాయి. మాజీమంత్రి శానమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య ప్రారంభించారు. భూదేవికి ఆర్య వైశ్య యువజన సంఘ సమాఖ్య అధ్యక్షులు శ్రీ జి. వి. సుబ్బయ్య శ్రేష్ఠి అధ్యక్షత వహించారు. తొలుత శ్రీ ఆర్. ప్రభోదరుపు స్వాగతం పలికారు. భారతి విద్యా మందిరం బాల బాలికలచే భగవద్గీత పఠనం గావించబడింది. సమావేశంలో ఆర్య వైశ్య సంఘం యువజన సంఘమంత్రుల సంక్షేమాన్ని గూర్చి పలువురు ప్రముఖులు శ్రీ రామలింగయ్య, శ్రీ కూర పాటి కృష్ణమూర్తి, శ్రీ లక్ష్మీకాంతంచెట్టి, శ్రీవి. వరహాలు శ్రేష్ఠి, శ్రీ వెంకటసుబ్బయ్య, శ్రీ కె. చిన్న వెంకట సుబ్బయ్య ఉపన్యసించారు. శ్రీ నన్నపనేని శ్రీరాములు, శ్రీ ఎన్. సుబ్బరాయుడు, శ్రీ కె. వరసింహ్మాచెట్టి మొదలగు వారు శ్రీ లోశయ్యకు సన్మాన పత్రములు వదిని సమర్పించారు. శ్రీ లోశయ్య, శ్రీ రామలింగం, శ్రీ జి. వి. సుబ్బయ్య చెట్టి, శ్రీ కృష్ణమూర్తి, శ్రీ లక్ష్మీకాంతంచెట్టి, శ్రీ వి. వరహాలు శ్రేష్ఠి గార్లను శ్రీ నాగుల సుబ్బరాయుడు దుశ్శాలువలతో పూలమాలలు వేసి సన్మానించారు. శ్రీ లోశయ్య రాయలసీమలో ఆర్యవైశ్యులు యిక మీదట భారీ పరిశ్రమల స్థాపనలో కృషి చేయాలని చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పరచి మన సంతతికి నిరుద్యోగ సమస్య లేకుండా చూచుకోవలసిన ఆవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

శ్రీరామలింగం రాజన్న ఎన్నికలలో వర్తకులందా ఒకే రాజకీయ పార్టీకి అండగా నిలిచి పోరాడాలని కోరారు. ఆర్య వైశ్య సంఘం, గుంటూరు సంఘాలకు కృషిచేసిన శ్రీ డి. వెంకటవెట్టి నాయుడైన వారిని ప్రశంసించారు. సమావేశానంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి. శ్రీ జె. వి. గుప్త వందన సమర్పణ గావించారు.

# సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీకి ప్రారంభోత్సవం

రాజధానిలో సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ అనే పేరుతో మరో కొత్త సాంస్కృతిక సంస్థ తెలిసింది. ప్రముఖ నాట్యాచార్యులు పద్మశ్రీ వేదాంతంసత్యనారాయణశర్మ సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీకి రవీంద్ర భారతిలో జూన్‌లో ప్రారంభోత్సవం చేశారు. సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ ఎ. రామకృష్ణారావు ఈసంస్థ బ్రోచర్‌ను శ్రీ శర్మను సత్కరించారు. సభికుడు ఒకరు రూ. 1,000 నగదును శ్రీవేదాంతం భాగవతరెడ్డి కూచిపూడి నృత్య శైలిని, ఇంకా బాగుగా అభివృద్ధి చేయాలనే ధ్యేయముతో ఈసంస్థను స్థాపించినట్లు సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి సి. దేవసేన తెలిపారు. మాజీమంత్రి శ్రీ కె. అయ్యపు రెడ్డి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

శ్రీమతి వి. రత్నం ప్రసాద్ (రేడియో విన్నక్కయ్య) వి. సత్యనారాయణ, (రేడియో సికాంబరం) జె. రామచంద్రమార్గి (రేడియో భాస్యయ్య) హాస్య పూరితమైన సంభాషణలతో శ్రోతలను అలరించారు.

నాట్యకళా మయూరి కుమారి ప్రసన్నరాణి కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మైమరపించింది. భృంగారహారి (పీరాంబరి రాగ) కీర్తన, అన్నమయ్య కీర్తన బ్రహ్మకడిగిన పాదము (ముఖారిరాగం) భాగవతాల తరంగం ఎంతో ముచ్చటగా నృత్య అభినయాలతో ఆమె ప్రదర్శించారు. భామా కలాపంలో ఒక అంశమైన "వినవమ్మ" "రానే మాధవి" "మదనాభ ధనా" పద రంగంగా నా మెడ మంగళ సూత్రము లేదను శాస్త్రీయ కూచిపూడి పద్ధతిలో అద్భుతంగా అభినయించి రసికుల మెప్పును పొందింది.

శ్రీ విశ్వేశ్వరపు సూర్య ప్రకాశ శర్మ నట్టువాంగం శ్రీమతి లక్ష్మీసుబ్రహ్మణ్యం గాత్రం, మృదంగం సైదాబాద్, వయోలిను సైదారాధాకృష్ణ, ప్రదర్శనకు జీవం పోశాయి.

## వీడ్కోలు

ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రారు ఆఫీసరు శ్రీ హెచ్. కె. శ్రీనివాసరావును ఆదోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకుబదిలీ అయిన సందర్భముపురస్కరించుకుని స్థానిక ఆఫీసుసిబ్బంది ఏర్పరచిన వీడ్కోలు సమావేశానికి శ్రీ హెచ్. ఎ. బి. సుగుణరాజు అధ్యక్షత వహించారు. ప్రార్థన శ్రీ పి. ఎస్. దస్తగిరి గావించారు. శ్రీ శ్రీనివాసరావుగారిని శ్రీ భాదర్ వలి, శ్రీ ఎస్. ఎ. సుకూర్, శ్రీ అమీర్ బాషా పూలమాలలు వేసి సత్కరించారు వందన సమర్పణ శ్రీ బి. సుబ్బరాయుడు గావించారు.

ఆళ్లగడ్డ తాలూకా పౌర సంబంధశాఖాధికారిని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖకి బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రముఖులు పత్రికా విలేకరులు, సంపాదకులు కలసి శ్రీ కె. జె. సుందరరాజుగారికి సన్మాన సభ ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లా డిప్యూటీడిటియో ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. నటరాజన్ అధ్యక్షత వహించారు. స్వాగత వచనాలు పార్థన వారపత్రిక సంపాదకులు శ్రీ కె. చిన్న వెంకటసుబ్బయ్య చేశారు. శ్రీ జె. వెంకటస్వామి డా. కె. ఆర్ వెంకట్రాది రావు, శిల్పి డి. బాలవీరాచారి రేడియోఆపిస్ట్ ఇంజనీరు శ్రీ ముఖ్తాద్యోశ్వర రావు ఉపన్యసించారు. శ్రీ కె. చిన్నవెంకట సుబ్బయ్య వందన సమర్పణచేశారు.

## హెన్రీ హైఫెజ్

ప్రపంచ సాహిత్యవ శతాబ్దిని తెలుగుపదిమంది పాఠకులకు పరిచయం చేసిన "కాశీ హస్తిశ్వర శతకం" అంగ్ల భాషలోకి అనువదించబడుతున్నది. ఈ మహాకార్యం తలపెట్టినవారు ఒక అమెరికన్ పండితుడు. ఈయన పేరు హెన్రీ హైఫెజ్ ఈయన కవి, సంపాదకుడు, రచయిత, ఆధ్యాయకుడు పరిశోధకుడును. విశ్వవిద్యాలయ ప్రవీణుడు. పలు ఐరోపా భాషలలోనూ, భారతీయ భాషలలోనూ హైఫెజ్ నిష్ణాతుడు. వయసు 46.

కేవలం అన్యభాషలలో వాఙ్మయ సమపార్జించటంతోనే సంతృప్తి చెందలేదు ఈయన ఇతరభాషలలో ప్రఖ్యాతిగాంచిన ప్రాచీన మహాకావ్యాలను ఆంగ్ల భాషలోకి అనువదించి బూసు కొన్నాడు.

తమిళ మహాకవి కంబర్ తొమ్మిదన శతాబ్దిలో రచించిన కంబ రామాయణంలో అరణ్యకాండను ఈయన ఇంగ్లీషులోకి అనువదిస్తున్నారు. తెలుగు సాహిత్యంలో ఈయన భూరిటి విరచిత కాళహస్తీశ్వర శతకం అనువాదానికి పూనుకొన్నారు. విస్కాన్సిన్ యూనివర్సిటీ ఆచార్యులగు శ్రీ వి. నారాయణరావు ఈ కార్యంలో ప్రొఫెసర్ హైఫెజ్‌కి సహకరిస్తున్నారు.

కంబరామాయణంలో అరణ్యకాండ అనువాద కృషిలో ఈయనకు మరొక అమెరికన్ పండితుడు, కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ జార్జి హార్ట్ సహకరిస్తున్నారు

ఇప్పటికే ప్రొఫెసర్ హైఫెజ్ ప్రొఫెసర్ హార్ట్ కలిసి తమిళ సంగం-వాఙ్మయ కాలానికి చెందిన 200 ధారా పద్యాలను ఇంగ్లీషులోకి అనువదించారు. ఈ అనువాద గ్రంథం పేరు-"పొయట్స్ ఆఫ్ టాప్ల్ యాంథాలజీస్." ఈ గ్రంథం 1979 లో ప్రచురితమైంది.

ప్రస్తుతం ప్రొఫెసర్ హైఫెజ్ "తమిళ సంస్కృతి సాహిత్య గ్రంథాల అనువాదంలో ఎదురయ్యే సమస్యలు"అనేఅంశంపై పి హెచ్.డి కోసం పరిశోధన చేస్తున్నారు.

1978 లో హైఫెజ్ ఒక యాత్రికుడుగా "పేర్ అర్ ది స్టార్స్ ఇన్ న్యూయార్క్"అనే ఈయన వ్రాసిన నవలకు లభించిన ఆదాయంతో హైఫెజ్ తిరిగి ఇండియా వచ్చాడు ఇండియా చారిత్రిక, సంగీత కళా ప్రదాన మైన అనేకప్రదేశాలను ఈయన సందర్శించాడు అమెరికా తిరిగి వెళ్ళిన తరువాత ఈయన కాలిఫోర్నియా యూనివర్సిటీలో దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియా అధ్యయనాల కేంద్రంలో చేరి తెలుగు, తమిళ సంస్కృత భాషల నభ్యసించాడు.

ఈ భాషలలో ఎం. ఏ. డిగ్రీ పొందినతరువాత హైఫెజ్ పుల్ బ్రైట్ ఉపకార వేతనంతో డాక్టరేటు పట్టంకోసం అధ్యయనం ప్రారంభించాడు. ప్రస్తుత ఈయన మదరాసులో కుప్పుస్వామి శాస్త్రి రిసర్చి ఇన్‌స్టిట్యూట్ క్యూరేటర్‌గా డాక్టర్ ఎస్. ఎస్. జానకితో కలిసి సంస్కృత అధ్యయనాలపై కృషి చేస్తున్నాడు. "ఇప్పటికే నేను మహాకవి కాళిదాసు'కుమార సంభవం' కావ్య అనువాదాన్ని పూర్తి చేశాను". దీన్ని ఈయన అదునిక అంగ్లి కవిత్వానికి అనుగుణంగా అనువదించారు

— భాస్కరన్ థామస్

## రోదసి నుంచి పర్వతాల ఫోటోలు దాని లాభాలు

అంతరిక్ష పోటోగ్రఫి ద్వారా సేకరించిన సమాచారం భూగోళ శాస్త్రవేత్తలు, పంట దిబ్బలనుపరిశీలించేశాస్త్రవేత్తలు, ఇతర సోవియట్ యూనియన్‌లోని ప్రధాన పర్వత ప్రాంతాలయిన పామీర్ పర్వతాల పటాన్ని సవివరంగా రూపొందించడానికి వీలు కల్పించింది.

పామీర్ పర్వతాల పటాన్ని ఉపయోగించి ఇప్పటి వరకూ తెలియని వంద మంచుదిబ్బలను గుర్తించడం జరిగిందన్నారు. అంతరిక్ష ఛాయా చిత్రాలు అందించిన సమాచారం వల్ల 500లకు పైగా మంచుదిబ్బలను గుర్తించగలిగినట్లు ఆయన వివరించారు

కాల్యూత్ - కిక్ష్యాకేంద్రం సిబ్బంది అందించిన సమాచారం తొట్టతొలి 1911లో ఉయం పరిమాణాన్ని భూకంపంపరీతంగా పెర్చిన సారెక్ కోయ్ సరస్సులోని జల పరిమాణాన్ని పరిశోధకులు నిర్ధిష్టంగా అంచనా వేయగలిగారు. ఈ ప్రకృతి సహజమైన రిజర్వాయర్లు మంది 18 ఘన కిలోమీటర్ల జలాన్ని తజిక్ స్థాన్ ఉజ్బెకిస్థాన్ తుర్కమెనిస్థాన్‌లోని భూముల సాగుకు మరలించి వచ్చునని ప్రవీణులు అభిప్రాయపడ్డారు వ్యోమనౌకలు. కిక్ష్యా కేంద్రాల నుండి భూమి ఉపరితలాన్ని ఫొటోలు తీయడం ద్వారా పర్వత ప్రాంతాలలో విద్యుత్ కేంద్రాలు డిజైనింగ్‌కూ, పరిసరాల స్థితిగతులు పరిశీలించడానికి అత్యున్నత ప్రకరంవనాల ప్రాంతాలను నిర్ధారించడానికి హిమపాతాన్ని బురద ప్రవాహాల ప్రమాదాన్ని గుర్తించడానికి వీలుకలుగుతూ వుంది. అంతరిక్ష సమాచారం మూలంగా పామీర్ పర్వతాలలో భారీ మంచుదిబ్బలను కనుగొనడం జరిగింది.

ఇంతేగాక, అంతరిక్ష సమాచారం పల్ల అపురూపమయిన సర్వత జంతువుల అలవాట్లను సైతం జంతు శాస్త్రవేత్తలు తెలుసుకో గలిగారు



## మధుర కవి కరుణశ్రీ

ఆ గాజుల పెట్టె పూరంతా తిరిగి అలసి సొలసి ఒక పెట్టు పీడన చేరడు. అతడి కిప్పుడు విశ్రాంతి కావాలి! తవ గాజులమరారం విలాపం అనే కవితా ఖండికలు వీరికిప్పమ్మెవ

# పరిచయం

లోంచి ఒక పుస్తకం తీసి అందరి తమ్ము యత్నంతో రాగాలు తీసి చదవసాగాడు. ఒక సామాన్య పాటకుని వేత ఇంతగా ఆదరింపబడుతున్న ఆ గ్రంథకర్త ఎవరో ?

ఎవరో ఆనరాడు! అతడే మన కరుణశ్రీ! సామాన్యుల కోసం అసామాన్యమయిన కవిత వందించిన కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు గుంటూరు తాలూకా కొప్పరపు గ్రామంలో 1912 ఆగస్టు 4వ తేదీన జన్మించారు. సంస్కృతాంధ్ర హిందీ భాషలో పాండిత్యం సంపాదించారు.

ఈయన కవిత్వంపై పోతన ప్రభావం పడింది. గాంధి ప్రభావం వల్ల 'పాకీ పిల్ల' వంటి కృతులను రచించారు. అద్వైత మూర్తి, సాంధ్యశ్రీ, కుంతీకుమారి, పుష్ప విలాపం అనే కవితా ఖండికలు వీరికిప్పమ్మెవ రచనలు. బుద్ధుని కనుణా దృష్టి వీరి నాకర్షించింది. తమ పేరుకూడా కరుణశ్రీ అని పెట్టుకోవడానికి యిదేకారణం. వీరి కరుణశ్రీ గ్రంథం 24ముద్రణలుపొందింది. ఉదయశ్రీ 48 ముద్రణలుపొందింది. ఇంతకంటే ప్రజాదరణకు పాత్రమయిన గ్రంథాలు తెలుగులో వెతకవలసి ఉన్నది. ఘంటసాల కంఠం కరుణశ్రీ కవిత్వాన్ని కమ్మగా ఆలపించింది.

పిల్లలకు కరుణశ్రీ కవిత్వమంటే ఎంత యిష్టమో 'తెలుగుబాల' శతకమే నిదర్శనం. ఇది లక్షకు పైగా ప్రతులు అమ్ముడు పోయిన చిన్న తలకాణం. భారత ప్రతిభ, ప్రేమమూర్తి, త్యాగమూర్తి, తెలుగుసీమ, కళ్యాణ దంపతులు, వీరభారతి, కరుణామయి, శ్రీనివాసోదాహరణం వీరి ఇతర కృతులు.

కరుణశ్రీగారికి ఎన్నో సన్మానాలు జరిగాయి. 1945లో పెద్దాపురం సన్మానం చెప్పుకోదగ్గది. తరువాత మదరాసు, పూనా, బిలాస్‌పూర్‌లలోనే గాక, పెక్కు చోట్ల అనేక సంఘాలవారు ఈ కవిని ఉచితరీతిన సన్మానించారు. 1961లో ఢిల్లీలో జరిగిన అఖిలభారత కవిసమ్మేళనంలో పాల్గొన్నారు. భువనవిజయ సభల్లో తిమ్మన పాత్ర ధరించి మువ్వనలందుకున్నారు. ఎన్నో సాహిత్య సభల్లో ఆంధ్ర సాహిత్యాన్ని గూర్చి మృదుమధురంగా ఉపన్యాసాలిచ్చారు.

-పులిచెర్ల సాంబశివరావు.

# ఆళ్లగడ్డ తాలూకాలో జమాబంది

ఆళ్లగడ్డ, జూన్ 23: ఆళ్లగడ్డ తాలూకాలోని అన్ని గ్రామాల గ్రామ సైపలాయితీ అవగా జమాబంది జూన్ 4నుంచి 9వ తేదీ వరకుకర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ మునిరత్నం నాయుడు జరువగల రని గ్రామాలలోని వారు వారి వారి వివాదాలను దరఖాస్తులను ఆ గ్రామ జమాబంది నిర్ణయమైన తేదీ అవగా ఫిర్కాల వారిగా ఆళ్లగడ్డ ,చాగలమర్రి, రుద్రవరం, శిరువెళ్ళ 6 ఫిర్కాల గ్రామాలు వరుసవారి హాజరు కావవ్సని తహశీల్దారు శ్రీ పి. సత్యనారాయణరావు తెలిపారు.

## శిల్పశాలా వార్షికోత్సవము

ప్రభుత్వ కారద శిల్ప కళాశాల వార్షికోత్సవం జూన్ 15 వ తేదీన ఆళ్లగడ్డ శ్రీ శారద శిల్ప కళాశాల మందిరంలో జరువనున్నట్లు, అదే రోజున ఆంధ్ర ప్రదేశ్ శిల్ప శిల్పుల అభిమానుల సంఘ వార్షికోత్సవం కూడా జరుగనుందని ప్రముఖ శిల్పి శ్రీ దురుగడ బాలవీరాచారి పత్రికల వారికి తెలియజేశారు.

వరకట్నం: మధ్య తరగతి ఆడపిల్లల తండ్రిని పీల్చుకొనితినే భూతం లాంటిది.

వర్ణాంతర వివాహాలు : కేవలం ఉన్నతాశాల వరకే కుల అమలుపరిచే వారు లేరు.

ప్రేమవివాహాలు :అవినిక్రమంగా ఉండి, ఫలించిన భరువుకి సుఖం.

నేటి ధరలు : రాకెట్‌ల కంటే వేగముగా ఆకాశాన్ని అంటుచున్నాయి.

నేటి విద్య : విజ్ఞానం కంటే స్వార్థమే ఎక్కువ భాగం ఉన్నది. యు. మాధవి, రాజాలగరువు.

వరకట్నం : మగపెళ్లివారి లేకి తనము.

వర్ణాంతర వివాహములు : ఎప్పటి కైనను అవసరమే.

ప్రేమ వివాహాలు: ముందాలోచన లేని వారికి అనవసరము.

నేటి విద్య : మాకూ చదువుంది అని చెప్పుకొనుటకు.

నేటి ధరలు : రాజకీయములు ఎంత అసహ్యంగా, భయంగామన్నవో, ధరలూ అంతే.

జమ్మలమడక కవకుర్తి, విజయవాడ


Join at Once

BEST RESULT VERY LOW FEE EFFICIENT POSTAL COACHING

POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD!

Recognised by and Affiliated with I.A.E., I.B.A.M., Commercial University

A.I.M.S, T.I.I.M.S, C.E.I. T.I.M.E-India & T.S.E-London.

SILVER-GOLDEN JUBILEE 34th YEAR

Enrolment & Guarantee Certificate will be issued

Career Oriented Correspondence Courses offered

1. MANAGEMENT COURSES: M.B.A M.B.M, A.M.I.B.M, D.B.A. Business Management, Marketing Management, Personal Management, Export Management, Hotel Management, Production Management, Industrial Management, Office Management, Hotel Reception, Business Administration & Public Relations. 2. COMMERCE COURSES: Accountancy, Cost Accountancy, Book Keeping & Accountancy, Income Tax Practice, Taxation Chartered Accounts, Journalism, Income Tax Inspectors, Bachelor of Accounts & Master of Accounts. (Passed S.S.L.C, P.U.C, Inter, +2 Higher Secondary and also Degree Holders are eligible for the above Management Courses & Commercial Courses) 3. DEGREE COURSES: Mysore B.A., B.Com M.A. Osmania B.A., B.Com. Andhra B.A., B.Com., Bihar B.A., B.Com., M.A. M.Com- bns sitting. (No previous School or College study is required) 4. LAW (PROFESSIONAL) COURSES: B.G.L. B.L., L.L.B. (All Degree holders are eligible) 5. COMMERCIAL GROUPS: Delhi Commercial University I.Com, D.Com, B.Com, B.Com (Hons) & M.Com. (No previous School or College study is required) 6. ENGINEERING COURSES: A.M.I.E.(I)-Civil/Mech/Electrical. A.M.I. Mech-E Equivalent to B.E.-Recognised by Govt. of India. A.S.C-(Civil), A.S.C.(Mech), A.S.C (Electrical), A.M.Ae.S.) I.I.T. Etc (S.S.L.C, S.S.C, H.S.C, P.U.C. Intermediate, Pre-Degree, B.Sc. Passed/Failed are eligible) 7. MEDICAL COURSES: Allopathy, Unani-Ayurvedic Siddha-R.M.P. Govt. Registration 8. GENERAL COURSES: Indian Service Commission, Higher Secondary, S.S.L.C, S.S.C

For full Particulars Please send Rs.3/- by Money order or Postal order.

SRI MURUGAN TUTORIALS

(Estd 21-9-1952 Govt. Regd No. 3072) HEAD OFFICE: RISHIVANDIYAM-PIN 606 206-TAMILNADU

REGIONAL OFFICE 41, ARCOT ROAD, KODAMBAKKAM MADRAS 600 024 Phone 486480


# 'కోరుకున్న వెంగుడు'

సాగరంలో అలలు, సంసారంలో కలతలు సహజం. సంసార నావలో కలతల సాగరాన్ని తరించటమే జీవితం. కలతలతో సాగే జీవితయాత్ర వరకప్రాయమే విప్లవప్రియా ప్రొడక్షన్స్‌వారి 'కోరుకున్నవెంగుడు' రంగుల చిత్రంలో భార్యాభర్తల ఎడతాటు జీవితం, చివరికి వారి పువ్వులమార్గమం ప్రధానకథ.

పార్వతి శ్రీమంతుల బిడ్డ. శంకరరావు సామాన్యుడు. పరిస్థితులు వారిని దగ్గర చేశాయి. వివాహం జరిగింది. శంకరరావుకు ఒక ప్రాణస్నేహితుడున్నాడు. అతడంటే పార్వతికి అసహ్యం. ఆ విషయంలో భార్యాభర్తలు ఘర్షణ పడి విడిపోతారు. పార్వతి అప్పటికే గర్భవతి.

ఎన్నో గడిచి పోయాయి. పార్వతికుమారుడు మురళి పెద్దవాడవుతాడు. గీత అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. కవీర్యహీనుని పరిస్థితులలో రాధ అనే అమ్మాయిని తన ప్రియురాలు గీతగా తల్లికి పరిచయం చేస్తాడు. రాధ సహర్యతో పార్వతిఆరోగ్యం కుదుటపడుతుంది. తనకు తగిన కోడలమ్మ కుంటుంది. రాధ ఎవరో కాదు---శంకరరావు స్నేహితుని కూతురు. స్నేహితుడు చనిపోగా శంకరరావే ఆమెను పెంచాడు.

విడిపోయిన పార్వతీ శంకరరావులను కలపాలని రాధ, మురళి ప్రయత్నించడం, భార్యాభర్తల పునస్సమాగమం పతాక సన్నివేశాలు.

ఈ చిత్రంలో ముఖ్యంగా చెప్పుకోదగింది పార్వతిగా లక్ష్మి నటన. ఆపాత్రకో లక్ష్మి జీవించింది. శంకరరావుగా, మురళిగా శోభన్ బాబు ద్విపాత్రాభినయం అభిమానులకు ఆనందం కలిగిస్తుంది. రాధగా జయసుధ చలాకీగా నటించింది.

దుర్ముహూర్తంగా సత్యనారాయణ హాస్యం మాస్‌ను ఆకర్షిస్తుంది.

నూతక్కి ప్రసాద్, రమాప్రభ, రూపా. చక్రవర్తి కతర ముఖ్యపాత్రలను పోషించారు.

సంకుటుంబంగా చూడదగిన చిత్రాలను రూపొందించడంలో దర్శకుడు కట్టా సుబ్బారావు తన ప్రత్యేక శైలిని మరోసారి ప్రదర్శించారు.

పాటలకు సత్యం కూర్చిన బాణ